# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21

**తరగతి: 5** Name: **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 3. సాలార్‌జంగ్ మ్యూజియం** **కృత్యపత్రం: 25**

అ) కింది పేరాను చదువండి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

సాలార్‌జంగ్ మ్యూజియం పై అంతస్తులో మొత్తం 18 అర్రలున్నయి. ముందుగ ఒక అర్రలకు పోయినం. అక్కడ అన్నీ చెక్క శిల్పాలు, చెక్క వస్తువులు ఉన్నయి. ఆ అర్ర నడిమిట్ల నిలువెత్తు చెక్క శిల్పం... దాని వెనుక అద్దం పెట్టారు. ముందు నుండి చూస్తె మగమనిషి, వెనుక భాగం అద్దంలో చూస్తె ఆడమనిషి బొమ్మలు కనబడుతున్నయి. ఎంత అద్భుతంగ ఉంది ఈ పనితనం. చెక్కినాయన చేతులకు మొక్కాలె. కాని ఆ గొప్పాయన పేరు తెలవలేదట. 19వ శతాబ్దానికి చెందిన ఫ్రాన్సు దేశస్థుడని మాత్రం తెలుసు. ఆ శిల్పంలో ఉన్న మనుషుల పేర్లు మెఫిస్టోఫిలిప్స్ (ముందు) మార్గరిట్టా (వెనుక). ఈ ఇద్దరూ గూడ జర్మన్ దేశంలో ప్రదర్శించే ఒక ప్రముఖ నాటకంలోని ముఖ్యపాత్రలట.

1. మ్యూజియం పై అంతస్తులో ఎన్ని అర్రలున్నాయి? ( )

ఎ) 24 బి) 16 సి) 18 డి) 81

2. అర్ర నడిమిట్లో ఉన్న శిల్పం దేనితో చేసినది? ( )

ఎ) చెక్క బి) పాలరాతి సి) ఇసుక డి) బండరాయి

3. ఈ శిల్పం వెనుక భాగం అద్దంలో చూస్తే ఏ బొమ్మ కనబడుతుంది? ( )

ఎ) మగ బొమ్మ బి) ఆడ బొమ్మ సి) సింహం బొమ్మ డి) ఏనుగు బొమ్మ

4. ఈ శిల్పంలో ముందు ఉన్న మనిషి పేరు ( )

ఎ) మార్గరిటా బి) మార్గ్గాసన్ సి) మెఫిస్టోన్ డి) ఫిస్టోఫిలిప్స్

5. ఈ శిల్పంలోని పాత్రలు ఏ దశంలోని నాటకంలోని పాత్రలు ( )

ఎ) జపాన్ బి) జర్మనీ సి) చైనా డి) ఇండియా